




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 06 ఫిబ్రవరి 2026


# అభివృద్ధికి నోచుకోని కుతుబ్షాయిపేట

◆మరమ్మత్తులకు నోచుకోని మల్కాపూర్ పెద్ద చెరువు

◆ పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

◆జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే రహదారి లేని గ్రామం!



మిగతా 2 లో..

**కొండాపూర్ మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రానికి సమీపంలో, కొండాపూర్ మండల పరిధిలో ఉన్న మేజర్ గ్రామపంచాయతీ మల్కాపూర్ పక్కనే ఉన్న కుతుబ్షాయిపేట (మధిర గ్రామం) నేటికీ అభివృద్ధికి నోచుకోకపోవడం . పట్టణానికి అతి దగ్గరలో ఉన్నప్పటికీ ఈ గ్రామానికి ఇప్పటికీ కనీస రోడ్డు సౌకర్యం కూడా లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేస్తోంది.

**శిథిలావస్థలో పాఠశాల భవనం లేని అంగన్వాడి కేంద్రం**

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. ఎప్పుడైనా కూలిపోతుందనే భయంతో విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువులు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. మరోవైపు చిన్నారుల సంక్షేమానికి కీలకమైన అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం లేకపోవడం గ్రామాభివృద్ధి ఏ స్థాయిలో ఉందో చెప్పే నిదర్శనంగా మారింది.

**మల్కాపూర్ అభివృద్ధి కుతుబ్షాయిపేటకు దక్కని ఫలాలు**

మండలంలోనే మేజర్ గ్రామపంచాయతీ ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ,

## ఎన్నికల ప్రచార ర్యాలీలో మంత్రి



మిగతా 2 లో..

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

రాష్ట్ర మైనారిటీ సంక్షేమా శాఖ మంత్రి మహమ్మద్ అజారోద్దీన్, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్, రాష్ట్ర సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి, కోహిర్

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**



మిగతా 2 లో..

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

◆జిల్లా కలెక్టర్ హైమావతి



మిగతా 2 లో..

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

రెవెన్యూ రికార్డుల నిర్వహణ , ప్రభుత్వ భూముల సంరక్షణ సక్రమంగా చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఐడిఓసి సమావేశ మందిరంలో ఆర్డీవోలు మరియు అన్ని మండలాల తాసిల్దార్లతో అధికారులతో సమావేశం నిర్వహించి గ్రామాలు, మండలాలు మరియు డివిజన్ల వారీగా వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా భూభారతి దరఖాస్తులు తాసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ లాగిన్ వరకు గల పెండింగ్ దరఖాస్తులను

## ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్నె కుమార్

9 లో..

## నూతన స్పోర్ట్స్ అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే

4 లో..

## కలెక్టర్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్



2 లో..

## జైలుకు వెళ్లొచ్చినోడే..

# మా వాళ్లను బెదిరిస్తాడా..!!

◆ఆ నేతకు చిప్పకూడు తినిపిస్తాం.

◆వినకుంటే తొక్కుకుంటూ తోలుతీస్తాం.

◆మంచిగుంటే మా అంత సంస్కారవంతులు లేరు.

◆బిజెపి జోలికొస్తే ఉత్తుత్తగా ఊరుకోం.

◆రామాయంపేట పురపోరు ఎన్నికల సభలో..

మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు హెచ్చరిక.



మిగతా 2 లో..

**రామాయంపేటమేజర్ న్యూస్:**

జైలుకెళ్లొచ్చినోడే బిజెపి అభ్యర్థులను బెదిరిస్తాడా..అసలు రామాయంపేటలో ఏం జరుగుతోంది.ఆ పార్టీ.. ఈ పార్టీలు మారుతూ నికార్సైన బిజెపి అభ్యర్థులనే ఫోన్లో పోటీ చెయ్యొద్దంటూ హుకుం జారీ చేస్తాడా..ఇలాగైతే త్వరలోనే ఆ నేతకు చిప్పకూడు తినిపిస్తామని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం రామయంపేట్ లో జరిగిన ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా రామాయంపేట పాత హైవే పై ఏర్పాటైన బహిరంగ సభలో ఎంపీ ఇంతటి హెచ్చరిక చేశారు.ఈ మున్సిపల్ లో ప్రజా ఆశీస్సులతో బిజెపి జెండా ఎగురుతుందన్నారాయన.ఇంకెంతకాలం పాతరాజ్యం సాగుతుందంటూ గట్టిగా

# అభివృద్ధికి నోచుకోని కుతుబ్షాయిపేట



(మొదటి పేజీ తరువాయి..)

దాని పక్కనే ఉన్న కుతుబ్షాయిపేట మాత్రం వెనుకబాటుకు గురవుతోంది. నాటి నుంచి నేటి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఈ గ్రామం అభివృద్ధి చెందలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పర్యాటక కేంద్రంగా మారాల్సిన మల్కాపూర్ పెద్ద చెరువు**

జిల్లాలోనే పెద్దదైన మల్కాపూర్ పెద్ద చెరువు కుతుబ్షాయిపేట గ్రామానికి ఆనుకొని ఉంది. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే మల్కాపూర్ కుతుబ్షాయిపేట గ్రామం కూడా ఆర్థికంగా ఎదిగే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. గత ప్రభుత్వాలు ఈ అవకాశాన్ని పూర్తిగా విస్మరించాయని విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా స్పందించాలి గ్రామస్తుల డిమాండ్ కనీస మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధికి దూరంగా మిగిలిపోయిన కుతుబ్షాయిపేట గ్రామాన్ని వెంటనే అభివృద్ధి చేయాలని, అలాగే మల్కాపూర్ పెద్ద చెరువును సమగ్రంగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆయా గ్రామాల ప్రజలు ఉన్నతాధి కారులకు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# జైలుకు వెళ్లొచ్చినోడే.. మా వాళ్లను బెదిరిస్తాడా..!!



(మొదటి పేజీ తరువాయి..)

స్పందించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఇంతటి బెదిరింపులకు పాల్పడ్డ.. బిజెపి విజయ దుందుభిని ఆపే శక్తి ఎవరికీ లేదని ఎంపీ స్పష్టం చేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా అధ్యక్షుడు వాగ్దాస్ మల్లేశంగౌడు , మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాగి రాములు, తోపాటు వెలుముల సిద్ధిరాములు, రామాయంపేట పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, శంకర్ గౌడ్ పబ్బసత్యం దోమకొండ రాములు, అనంతలక్ష్మి,భాను కవిత, ఆకుల రమేష్, అక్కన్నపేట సర్పంచ్ యాదగిరి, బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు ఉన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పరిష్కారించడం మరియు ప్రభుత్వ భూముల పరిరక్షణపై సమీక్షించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో రెవెన్యూ వ్యవస్థ చాలా ముఖ్యమైనదని అన్నారు. భూ సంబంధిత సమస్యలు ప్రధానంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలలో ఒకటిగా ఉంటుందని అన్నారు. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారితనం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంను పారదర్శకంగా అమలు చేసి భూ సమస్యలు లేకుండా ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదే అని అన్నారు. చట్టం ప్రకారం భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలన ద్వారా దరఖాస్తుల త్వరగా అన్ని స్థాయిలలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకొని రెవెన్యూ వ్యవస్థ పై ప్రజలలో గౌరవం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ రెవిన్యూ అధికారుల ముఖ్యమైన బాధ్యత అని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆర్ఓ ఆర్, 1బి తదితర అన్ని రకాల రెవెన్యూ రికార్డులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. త్వరలోనే రెవెన్యూ రికార్డులపై డిప్యూటీ తాసిల్దార్లకు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నాబాద్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దారులు, ఈడియం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో గురువారం నిర్వహించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఈడియం సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ర్యాలీలో మంత్రి

(మొదటి పేజీ తరువాయి..)

పట్టణ కేంద్రంలోని మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ ఎన్నికల ప్రచారానికి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారోద్దీన్, డాక్టర్ చంద్రశేఖర్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అజారోద్దీన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన కోహిర్ మునిసిపాల్టీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి ,అన్ని వార్డులను కైవసం చేసుకొని కాంగ్రెస్ విజయం సాధించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, పట్టణ అధ్యక్షులు శంషీర్, షౌకత్ అలి, షాకీర్ అలి, మల్లన్న పాటిల్, వీరారెడ్డి, సర్పంచ్ లు విద్యా సాగర్, వీరారెడ్డి, రాజుకుమార్, మాజి ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి రథోత్సవానికి పెద్ద శంకరంపేటలో ఘనస్వాగతం...



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

శ్రీ సత్యసాయి రథోత్సవం పెద్ద శంకరంపేటకు చేరుకోవడంతో గురువారం సాయంత్రం తిరుమ లాపూర్ వద్ద పేట శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. అనం తరం భక్తులు ప్రత్యేకంగా అలంకరించిన సత్యసాయి రథోత్సవం ముందు భజనలు కీర్తనలు పాడుతూ తిరుమలాపూర్ నుండి పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ గాంధీ చౌరస్తా ల మీద ప్రియాంక కాలనీ వరకు రథో త్సవం ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా భక్తులు ప్రజలు రథోత్సవంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జోగిపేట మీదుగా ప్రారంభమైన సత్యసాయి రథయాత్ర పెద్ద శంకరంపేట మీదుగా గురువారం రాత్రి వరకు నారాయణఖేడ్ కు చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పేట మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. సత్య సాయి సేవ సమితి బాధ్యులు మారుతి రావు పాటిల్. కుమ్మరి మల్లేశం. విట్టల్ గౌడ్. బతిని అశోక్ గాండ్ల వీరన్న. రాజేశ్వరి. రాణి. శోభారాణి అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## కొప్పోల్ జాతర ఏర్పాట్లపై సమీక్ష



**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై ఇంచార్జి తహసీల్దార్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రైతువేదికలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 14 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 17 వరకు నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, ఫైర్, పారెస్ట్, పంచాయతీ కార్యదర్శులతో ఆయా శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, కొప్పోల్ ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బంధోబస్తు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి బద్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు. గుండంలో క్లోరినేషన్ ను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యదర్శులు నియమించి శాంతి బద్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతిబద్ధతలు పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో క్రాంతి కుమార్, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, ఫైరర్ ఎస్ఐఐ వైద్యాధికారి శరీపొద్దిన్, ఎంపీవో జాకీర్ హుసెన్, ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్రెడ్డి, రాయిని మధు సూధన్, రాజశేఖర్రెడ్డి, కందుకూరి రవిందర్, ఎర్రం రమేశ్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, ప్రభులు సార్, మురళీగౌడ్, కిషన్ రావు, బేతయ్య, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం

## గడపగడపకు ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి






**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 7, 12,13, వార్డులలో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి7వ వార్డు అభ్యర్థిగా విజయ్ బుజ్జి గారి కారు గుర్తుకు. 12వ వార్డు అభ్యర్థిగా పరశురాం కారు గుర్తుకు. 13వ వార్డు అభ్యర్థిగా మిట్టు కారు గుర్తుకు. 15 వార్డు అభ్యర్థిగా రూబీన నజీబ్ కారు గుర్తుకు ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... నారాయ ణఖేడ్ పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గల్లి గల్లికి సిసి రోడ్లను, ప్రతి ఇంటికి తాగడానికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని అందించిన ఘనత మాకే దక్కుతుందని తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రి, ఆక్సిజన్ పార్క్, ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి మున్సిపాలిటీపై సమీక్షా సమావేశం



## హాజరైన పార్టీ నేతలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన వార్డు ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జులతో నిర్వహించిన సమీక్షా సమావేశం ఈ సమావేశంలో మున్సిపాలిటీకి సంబంధించిన రాజకీయ, సంస్థాగత పరిస్థితులపై సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు చింత ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, వార్డు స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఇన్‌చార్జ్ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపే విధంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి , డాక్టర్ శ్రీహరి యాదవ్ నంగునూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి పాల్గొన్నారు. వేదికపై క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అలాగే సంగారెడ్డి లోని 21వ వార్డులో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు దండే అనిత భార్గవి నాగరాజు తరఫున ప్రచారం చేస్తూ భార్గవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# నన్ను గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తా

## 7 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వంశీ యాదవ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలోని 7 వార్డులో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి వంశీ యాదవ్ దూసుకుపోతున్నారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వార్డు సమస్యలను నేరుగా తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు. అభివృద్ధి జరగాలంటే సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ప్రజల సమస్యలను బాధ్యతగా తీసుకుని పరిష్కారం కోసం నిరంతరం పోరాడతానని హామీ ఇచ్చారు. మాటలకన్నా పనితోనే తనను తాను నిరూపించుకుంటానని, వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని వంశీ యాదవ్ తెలిపారు. కార్యక్రమం లో గొల్ల మల్లేష్ వై గోపాల్ మన్నే పవన్ కుమార్ జి అనంత రామ్ గౌడ్ నర్సింలు నాయకులు, యువకులు కాలనీ వాసులు ఉన్నారు....

# పిచ్చి మొక్కలు, గడ్డి తొలగింపు.



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం, వట్టిపల్లి నుండి అంబుజబొగుడ, గజవాడ. రేగోడు వెళ్లే రోడ్డులో పిచ్చి మొక్కలతో గడ్డితో ఇరువైపులా నిండిపోయింది. అడవి పందులు చిన్న జీవులు రోడ్డు పైకి వచ్చి, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇది గమనించిన వట్టిపల్లి సర్పంచ్ ఎం రవీందర్ ,మంచిర్యాల తండా సర్పంచ్ జ్యోతి మోహన్, పొదలను ,గడ్డిని తొలగించాలని భావించి ,04బి02బి 26 నాడు జెసిబి సహాయంతో పొదలను ,,గడ్డిని తొలగించినారు. ఈ కార్యక్రమంలో ఎం రవీందర్, జ్యోతి మోహన్ తో పాటు దిగంబర రావు , వెంకట్రావు ,కాజా , మౌలానా ,ఇంతియాజ్, సేవా నాయక్, నరసింహ గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నేడు ముగియనున్న న్యాల్కల్ జాతర



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామంలో గల హజ్రత్ పీర్ గయాబ్ సాహెబ్ దర్గా జాతర ఉత్సవాలు గత నెల 30వ తేదీ జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఈ జారత శుక్రవారంతో ముగియనున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం నాడు రాత్రి ఖవ్వాలి, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 6న (శుక్రవారం) ఉదయం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు.

# వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

## పంచాయతీ కార్యదర్శులకు డీఎల్ పీఓ ఆదేశం

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



గ్రామాలలో ఇంటిపన్ను వంద శాతం వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని జహీరాబాద్ డీఎల్ పీఓ అమృత అన్నారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్కల్ ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి ఇంటి పన్నులు నూటికి నూరుశాతం వసూలు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతోనే కాకుండా పంచాయతీల నుంచి వచ్చే ఆదాయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో ప్రభులు, ఎంపీఓ సౌజన్య, సూపంటెండెంట్ నరేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కదిలిన జగ్గారెడ్డి కుటుంబం

**సదాశివపేట లో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన**

**సంగారెడ్డి పట్టణం లో ప్రత్యేక ఆకర్షణ గా జయాచైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం**

**సంగారెడ్డి లో సభలు, సమావేశాలు, చేరికలు, ఇంటింటి ప్రచారం తో**

**హోరెత్తించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికలకు కొన్ని రోజులే మిగిలి ఉండటం తో సంగారెడ్డి, సదాశివపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రచార వేగాన్ని పెంచింది. జగ్గారెడ్డి కూతురు జయాచైతన్య రెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు. జయాచైతన్య రెడ్డి సంగారెడ్డి పట్టణం లోని 21,19,29,8,27 వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఇల్లుల్లు తిరుగుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జయాచైతన్య రెడ్డి అందరినీ ఆకర్షించారు. ప్రచారం సందర్భంగా జయా రెడ్డి కి ప్రజలు తమ సమస్యలను వివరించారు. మీకు జగ్గారెడ్డి ఉన్నారు, ధైర్యంగా ఉండండి అంటూ ప్రజలకు భరోసా కల్పించారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సంగారెడ్డి పట్టణం అభివృద్ధి లో ముందుకు సాగాలి అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణం లోని 24,25,26,05,38 వ వార్డులలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 38 వార్డులలో అన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, జగ్గారెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి పట్టణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి సంగారెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.

**సదాశివపేట లో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన**

సదాశివపేట లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం మొదలుకుని దుర్గమ్మ గుడి , గాంధీ చౌక్ , శాస్త్రి రోడ్ , బస్టాండ్ , సుభాష్ రోడ్ , తిలక్ రోడ్ గుండా పాదయాత్రగా తిరుగుతూ సందడి చేశారు. వ్యాపారులను,ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. గాంధీ చౌక్ లో ఒక దుకాణం లో కూర్చుని కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజల తో సమావేశం అయ్యారు. చాయ్ తాగుతూ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు చేశారు. సదాశివపేట పట్టణం లోని 26 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. అలా గెలిపించుకుంటే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు తీసుకువచ్చి సదాశివపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని, గెలిచి తనవద్దకు రావాలన్నారు. ఈ పర్యటన లో జగ్గారెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, చిరు, కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారం ముమ్మరం చేసిన 27వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మంజుల నాగరాజుగౌడ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్..**

సంగారెడ్డి పట్టణంలోని 27 వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి మంజుల నాగరాజుగౌడ్ కౌన్సిలర్ అభ్యర్థి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా ఆమె ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డులోని సమస్యలను తెలుసుకుని, ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా వార్డుకు సంబంధించిన పలు కాలనీల్లో పర్యటించి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను పరిష్కరిస్తారని మాట ఇచ్చారు.ప్రజలకు మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి అంశాలపై తమ ప్రణాళికలను వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. స్థానికులు తమ సమస్యలను అభ్యర్థి దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని నాయకులు తెలిపారు. అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి

**అందోల్ మేజర్ న్యూస్ :**



గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ హనుమంతు అన్నారు. మండల పరిధిలోని రాంసాన్ పల్లి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కరించేందుకు గ్రామంలో నూతన బోరు వేయిస్తున్నట్లు ఆయన అన్నారు. రాబోయే వేసవికాలంలో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకే ముందస్తుగా గ్రామంలో బోరు వేయిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పృథ్వి, ఆయన వెంట గ్రామ నాయకులు దామోదర్, జోగినాథ్, కిష్టారెడ్డి, సత్యం లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఒక అవకాశం ఇవ్వండి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 7 వ వార్డు బిఆర్ ఎస్ అభ్యర్థి శరత్ యాదవ్ అన్నారు. యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. కార్డు ప్రజల మద్దతుతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆయన అన్నారు.



# ప్రచారం హోరు...ఎన్నికల జోరు..!

**అవకాశం ఇవ్వండి... సేవకునిగ పని చేస్తా..!**

**తొమ్మిదవ వార్డు అభ్యర్థి మద్దూరి సునీత జగదీశ్వర్**



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటు కోహిర్ పట్టణం లోని 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి మద్దూరి సునీత జగదీశ్వర్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వాదించాలని ఓటర్లను ఆకర్షించారు. ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మాజి మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుల సహాకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, 9వ వార్డు పెద్దలు ఉన్నారు.



# గ్రామాలను సందర్శించిన సెర్ప్ డైరెక్టర్

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని మల్లికార్జున పల్లి, మునిపల్లితో పాటు ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు అన్ని రకాల పెన్షన్ లు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర సెర్ప్ డైరెక్టర్ గోపాల్ రావు చేయూత పథకం ద్వారా అందించే అన్నీ రకాల పెన్షన్ లను మునిపల్లి , మల్లికార్జునపల్లి తదితర గ్రామాలలో ఇంటింటికీ తిరిగి వెరిఫికేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ పూజ, ఎంపీడీవో అంజయ్య, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బిఆర్ఎస్

**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..!**

**34వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి రజీయ బేగం యాదుల్**

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, తమను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 34వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి రజియా బేగం యాదుల్ అన్నారు. గురువారం ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. మాజీ సీఎం, అధినేత కెసిఆర్, మాజి మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుల సహాకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# విద్యార్థుల చదువులకు స్టడీ మెటీరియల్ ఒక వరం






**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల చదువులకు,పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి స్టడీ మెటీరియల్ ఒక వరం లాంటిదని రాయికోడ్ మండల తహశీల్దార్ ఆశాజ్యోతి, ఎంపీడీఓ మసూద్ షరీఫ్,ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.గురువారం నాడు మండల కేంద్రమైన రాయికోడ్ లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని 98 మంది పదో తరగతి విద్యార్థులకు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 65 మంది పదో తరగతి విద్యార్థులకు సాక్షి వారి గణితం,భౌతిక శాస్త్రం స్టడీ మెటీరియల్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాక్షి యాజమాన్యం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అని ఈ స్టడీ మెటీరియల్ తో విద్యార్థుల చదువుకు ఎంతో దోహదం చేస్తుందని కొనియాడారు అలాగే విద్యార్థులు శ్రద్ధతో కష్టంగా కాకుండా ఇష్టంగ చదువుకుని పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# 12 వ వార్డులో సొంత హామీలతో ముందుకు

## ఆదరించి గెలిపిస్తే... ప్రతి ఇంటికి నాని పథకాలు



**అందోల్ మేజర్ న్యూస్ :**

12వ వార్డుల్లో ఆదరించి గెలిపిస్తే.. ప్రతి ఇంటికి తాను ప్రవేశపెట్టిన పథకాలు అందజేస్తానని అవార్డు కౌన్సిలర్ అభ్యర్థి సరస్వతి అభ్యర్థించారు. పురపాలక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా గురువారం 12 వ వార్డులో మెనుఫెస్టో విడుదల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వార్డులో తమ సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వార్డులోని డెలివరీ అయిన మహిళలకు10వేల రూపాయలు, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు, సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎడ్యుకేషన్ నాని కిట్, నీటి సమస్య పరిష్కరించేందుకు బోర్ల ఏర్పాటు, సొంత నిధులతో శివాజీ విగ్రహం ఏర్పాటు, మంత్రి కృషితో కట్టమ్మ కుంట నుండి రాజరాజేశ్వరి ఆలయం వరకు సిసి రోడ్డు పైపులైను ఏర్పాటు, వార్డులో ఉన్న కందకం కాల్వపై సిసి రోడ్డు ఏర్పాటు, మంత్రి కృషి తోటి వార్డులో చిల్డ్రన్ పార్క్, మధ్యరంగం నుంచి ఎర్రారం హైవేకు రోడ్డు నిర్మాణం, 12వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మేనిఫెస్టోను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన స్పోర్ట్స్ అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీ ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని బంధం కొమ్ములో ఏర్పాటుచేసిన హనుమంత రెడ్డి స్పోర్ట్స్ బాక్సింగ్ అండ్ కిక్ బాక్సింగ్ నూతన అకాడమీ ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్పోర్ట్స్ పట్ల శ్రద్ధ వహించాలని అదేవిధంగా వ్యాయామ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఇలాంటి అకాడమీలు ఏర్పాటు చేయడం వల్ల యువతరానికి ఎంతో ఉపయోగకరంగా ఈ యొక్క అకాడమీలు తోడ్పాటు అందిస్తాయని వారు అన్నారు. కావున ఈ యొక్క నూతన అకాడమీ స్పోర్ట్స్ బాక్సింగ్ అండ్ కిక్ బాక్సింగ్ సెంటర్ నిర్వాహకులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్,మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి,స్థానిక మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు,మాజీ కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్,మాజీ కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చాటకూరి బాల్ రెడ్డి,దాసు యాదవ్, చాటకూరి మహిపాల్ రెడ్డి, జ్ఞానేశ్వర్ అకాడమీ నిర్వాహకులు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ నిర్వహణపై సమన్వయ సమావేశం

## తహసిల్దార్ అశోక్ ఎంఈఓ దశరథ్

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గిర్మాపూర్‌లో 13, సంగారెడ్డిలో 7 ఈవెంట్లు నిర్వహణఅసెంబ్లీ లెవెల్ సీఎం కప్ క్రీడా పోటీల నిర్వహణలో భాగంగా ఈరోజు స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 20 క్రీడా ఈవెంట్లలో 13 ఈవెంట్లు గిర్మాపూర్‌లో, మిగిలిన 7 ఈవెంట్లు సంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించాలని నిర్ణయించారు.ఈ పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ఉదయం 9.00 గంటలకు పాఠశాల ప్రాంగణంలో హాజరుకావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఈఓలతో పాటు గిర్మాపూర్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ అసెంబ్లీ పరిధిలోని వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గతంలోనే అక్కడ కురుమ సంఘం భవనం

- తర్వాతనే హనుమాన్ దేవాలయం నిర్మాణం
- లేనిపోని ఆరోపణలు చేసే సహించేది లేదు
- విలేకరుల సమావేశంలో కురుమ సంఘం నాయకులు కరికె సత్యనారాయణ, ఊరెళ్ళ యాదగిరి

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

కురుమ సంఘం భవనం ఏర్పాటు చేసిన తర్వాతనే హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగిందని, చాలా రోజుల నుండి అక్కడ కురుమ సంఘ భవనం ఉందని, అన్ని కుల సంఘాల భవనాలు ఉన్నట్టే కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసుకున్నామని రామచంద్రాపురం కురుమ సంఘం నాయకులు కరికె సత్యనారాయణ, ఊరెళ్ళ యాదగిరిలు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ లో ఆలయ భూమిలో కురుమ సంఘం భవనాన్ని నిర్మిస్తున్నారంటూ ఓ వర్గం వారు చేసిన ఆరోపణలను ఖండిస్తూ గురువారం విలేకరుల సమావేశంలో రామచంద్రాపురం కురుమ సంఘం సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ.. 1973-74 సంవత్సరంలో బీహెచ్ఈఎల్, ఇక్రిశాట్ వారికి మందుమూల గ్రామం భూములు విలీనమవడంతో రామచంద్రాపురం గ్రామంలో ప్లాట్లను కేటాయించిందన్నారు. రామచంద్రాపురంలో ప్రస్తుతం 400 కురుమ సంఘం కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. 130 గజాల స్థలంలో అప్పట్లోనే కురుమ సంఘం భవనాన్ని ఏర్పాటు చేసి సమావేశాలు జరిగేవనీ తెలిపారు. దీని పక్కనే హనుమాన్ ఆలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. 130 గజాల స్థలంలో ఉన్న పాత భవనాన్ని తొలగించి నూతన కురుమ సంఘం భవనాన్ని నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందరికి ఉపయోగపడేలా సామూహిక భవనం ఏర్పాటు చేద్దామంటే ఓ వర్గం వారు రాద్దాంతం చేయడం సరికాదన్నారు. ఇష్టం వచ్చినట్లు తమపై ఆరోపణలు చేస్తున్న వారు ప్రభుత్వ పార్కు స్థలాలను కబ్జా చేసి రెండు భవనాలను నిర్మించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఆస్పత్రి పక్కనే రోగులకు ఇబ్బందిగా ఉన్న కల్లు కంపౌండ్ ను సైతం తొలగించాలని డిమాండ్ చేశారు. అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కురుమ సంఘం సభ్యులు గోవింద్, ఐలేష్, తొంట కృష్ణకాంత్, తొంట నరసింహా, ఆలూరి గోపాలకృష్ణ, ఎలవర్తి మల్లేష్, ఊరెళ్ళ రాజు, కరికె నరసింహా, పొద్దుటూరి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# 15వ వార్డులో చిట్టిబాబుకు ప్రజల బ్రహ్మారథం

## ఇంటింటి ప్రచారంలో వెల్లువెత్తిన ఆదరణ



**అందోలు, మేజర్ న్యూస్:**
జోగిపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిట్టిబాబు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.ప్రచారం ప్రారంభ మైనప్పటి నుంచే ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.దారి పొడుగునా మహిళలు, వృద్ధులు, యువకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ముఖ్యంగా మహిళలు చిట్టిబాబును బ్రహ్మారథం పట్టారు.ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిం చగా ప్రజలు ఆత్మీయంగా పలకరి ంచారు.తనకు గతంలో చేసిన సేవలను ప్రజలు గుర్తు చేసుకున్నారు.వార్డు అభివృద్ధికి తన ప్రణాళికలను ఆయన వివరించారు.తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు.వృద్ధులు "గెలుపు నీదే" అంటూ ఆశీర్వదించారు.యువత కూడా చిట్టిబా బుకు పూర్తి మద్దతు ప్రకటించింది. ప్రచారంలో నినాదాలతో వాతావరణం ఉత్సా హంగా మారింది.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తాన న్నారు.ప్రతి కుటుంబ సమస్య తన సమస్యగా భావిస్తానని తెలిపారు.వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ప్రజల విశ్వాసమే తన బలమని చిట్టిబాబు పేర్కొన్నారు.ఇంటింటి ప్రచారం ప్రజల్లో కొత్త ఉత్సాహం నింపింది.చిట్టిబాబు విజయంపై పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.ప్రచారం మొత్తం సానుకూల వాతావరణంలో సాగింది.15వ వార్డులో కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోంది.

# గత ఎన్నికల కంటే అధిక మెజార్టీ ఇవ్వండి

## మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్

## 10లో ఉపందుకున్న ఎన్నికల ప్రచారం



**అందోల్ మేజర్ న్యూస్:**
గతంలో నన్ను ఏ విధంగా గెలిపించారో... ప్రస్తుతం జరుగుతున్న పురపాలక ఎన్నికల్లో గతం కంటే అధిక్యం మెజార్టీ ఇవ్వాలని 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేఖా ప్రవీణ్ కోరారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పట్ట ణంలోని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం 10 వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రు. వార్డులో ఇంటింటికి ముమ్మరంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల రేఖా ప్రవీణ్ ఎన్నికల ప్రచారం చేశారు. పెద్ద ఎత్తున యువత రేఖా ప్రవీణ్ కు మద్దతు పలికారు. భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10వ వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తానని అన్నారు. అందుబాటులో ఉండే అభ్యర్థికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. జరుగుతున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. ఆమె వెంట ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, నాయకులు గుర్రపు కృష్ణ, మోదీని రాజు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమవళినీ కచ్చితంగా పాటించాలి

## గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య



**జిన్నారం మేజర్ న్యూస్:**
2వ మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో రాజకీయ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సూచించారు.గురువారం గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎన్నికల వ్యయానికి సంబంధించిన వివరాలను 45 రోజులలోపు కార్యాలయంలో సమర్పించాలన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో 18 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మున్సిపాలిటీలో హెల్ప్ డెక్కు నామినేషన్ల స్వీకరణ ఫిర్యాదులు సందేహాల సంబంధిత ఆర్జీలు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియల ఘట్టాలు పూర్తి చేసామన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందన్నారు. సభలు సమావేశాల కోసం అధికారుల నుంచి అనుమతి పొందాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల అధికారులు, పోలీసు శాఖ అధికారులు 72 మంది అభ్యర్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల వ్యయ సహాయధికారి సురేష్ రెడ్డి, బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు, టి ఓ టి రవికుమార్, బాల నరసింహారెడ్డి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, నవీన్, అనుపమ, భవాని, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# 12 వ వార్డులో గెలుపు ఖాయమన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేట పట్టణంలోని 12వ వార్డు నందు ఉదయం 10:00 నుండి తమ వార్డు ప్రజలందరితో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత రాజు ఇంటింటా తిరుగుతూ గత కాలంలో తాము చేసినటువంటి సేవల గురించి ప్రజలకు తెలియపరుస్తూ తమ ప్రచారాన్ని కొనసాగించారు. రానున్న రోజులలో 12వ వార్డును మరింత అభివృద్ధి చేస్తానని తమ ఓటరరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు. అపోజిషన్ వారు గత 20 సంవత్సరాల నుండి పదవిలో ఉన్నా కూడా వార్డు ప్రజలను పట్టించు కోలేరని ఇప్పటికే ప్రజలు వారిపై విసుగుచెంది మా వెంటే ఉన్నారని తెలియపరిచారు. పులి మామిడి మమత మాట్లాడుతూ మీకందరికి తెలుసు మేము మన వార్డులో ఇప్పటికే ఎన్ని పనులు చేశామో గమనించండి. అప్పుడు మేము అధికారంలో లేనప్పటికి మేము ఎన్నో పనులను చేశామని, ఇప్పుడు మా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని, అందుకోసమే నన్ను భారీ మెజారిటీతో గెలిపించగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా మా నాయకులు తూర్పు నిర్మల జగ్గారెడ్డి గార్ల సహాయ సహకారాలతో మన వార్డును మరింత అభివృద్ధి చేస్తానని పులి మామిడి మమత ప్రజలకు హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి, కంది కృష్ణ, 12వ వార్డు ఇంచార్జ్ వడ్ల బింబధర్ చారీ, మైనారిటీ సోదరులు ఎగ్బాల్, చోటు, సత్తార్, ఫయాజ్, జబ్బార్, ఇసుబ్, ఖర్చర్ల హరీష్, నరేష్, రాగం అనిల్, చిన్న, గుణాకర్, ఆంజనేయులు, రాము, ఇహకీల్ ఫహీం, మాణిక్యం, పరమదాసు, అఖిల్, మనోజ్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# స్వచ్ఛత కార్యక్రమాలను పాటిద్దాం

## శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్

## తడి,పొడి చెత్తపై విద్యార్థులకు అవగాహన



**జిన్నారం మేజర్ న్యూస్:**
స్వచ్ఛతను పాటించి బొల్లారం పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు.. తడి,పొడి చెత్త పై విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణాన్ని స్వచ్ఛతగా తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని సూచించారు. తడి ,పొడి చెత్త వేరు చేసే విధానంపై తల్లిదండ్రులకు సంపూర్ణంగా అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. వేరు చేసిన తడి, పొడి చెత్తను ప్రతిరోజు ఇంటి వద్దకే విజిల్ వేస్తూ వచ్చే చెత్త సేకరణ సిబ్బందికి అందజేయాలని తెలిపారు. స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జవాన్ హరీష్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం తెలంగాణ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక దృష్టితో ప్రతి నియోజక వర్గంలో క్రీడలను ప్రోత్సహించి ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపే విధంగా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సీఎం కప్ పోటీలను నిర్వహిం చడంతో సీఎం కప్ పోటీలను ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో కూడా ఎస్జిఎఫ్ జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని మా ఎస్జీఎఫ్ పోటీలలో కూడా ఎంతోమంది విద్యార్థులు పాల్గొనడం జరిగిందని ప్రతి ఒక్కరూ చదువుతోపాటు కొంత సమయం క్రీడలకు సమయం ఇవ్వాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి విద్యార్థులకు సూచించారు మన నియోజకవర్గానికి అతి త్వరలోనే ఇండోర్ మరియు ఔట్డోర్ మంజూరు చేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ప్రజా ప్రభుత్వం యువత అభివృద్ధి కట్టుబడి ఉందని ఇలాంటి కార్యక్రమాలు స్థానిక ప్రతివాలను ప్రోత్సహిస్తాయని చెప్పారు విద్యా క్రీడలు ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రధానితో ఇస్తుం దని అందరూ పాల్గొని విజయం సాధించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వారి వెంట ఖేడ్ ఎమ్మార్వో ఎంపీడీవో ఎంఈఓ మరియు పీడీలు ఉపాధ్యాయులు విద్యార్థులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారూ

# గడపగడపకు ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం మున్సిపల్ పట్టణంలోని 2వ వార్డు మరియు 3వ వార్డు మరియు 4వ వార్డులలో గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను చేయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన నారాయణఖేడ్ శాసనస భ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రజలతో మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన రెండు సంవత్సర కాలంలోనే ప్రతి కాలనీలలో సిసి రోడ్డు మరియు డ్రైనేజీ కాలువలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించామని పట్టణంలో విద్యుత్ సమస్య మరియు త్రాగునీటి సమస్య ఉండకూడదని ముందుగానే చర్యలు తీసుకోవడం జరిగిందని అలాగే పట్టణంలోని ప్రధాన చౌరస్తాలలో జంక్షన్లో సుందరీకరణను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు అలాగే పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం మరియు పిల్లలకు ఆడుకోవడానికి మంచి పార్క్ ఉండాలనే ఉద్దేశంతో అర్బన్ ఫారెస్ట్ పార్కును ఏర్పాటు చేయడం జరిగిందని దాని పనులు కూడా జరుగుతున్నావని త్వరలోనే అర్బన్ పార్క్ ప్రారంబి ంచడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు కావున అధికార పార్టీకి ఓటేసి ఖేడ్ మున్సిపాలిటీ ని మరింత అభివృద్ధి చేసుకుందామని ప్రతి ఒక్కరు చేయి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షట్కర్ 2వవార్డ్ అభ్యర్థి సురేఖ విట్టల్, 3వ వార్డు శైలజ ఆనంద్, 4వ వార్డు దారం శంకర్ సెట్, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలి మెడలో పుస్తెల తాడు లాకెళ్లిన నిందితుడి అరెస్ట్.

## 10 గంటల్లోనే కేసును ఛేదించిన చేర్యాల పోలీసులు




**చేర్యాల/ మేజర్ న్యూస్**

చేర్యాల మండల పరిధిలోని చుంచనకోట గ్రామంలో బుధవారం జరిగిన దొంగతనం కేసును చేర్యాల పోలీసులు కేవలం 10 గంటల వ్యవధిలోనే ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారు. చేర్యాల ఎస్సై నవీన్ కేసు వివరాలను వెల్లడిస్తు చుంచనకోట గ్రామానికి చెందిన మంద గాలమ్మ (68) అనే వృద్ధురాలు ఫిబ్రవరి 4న ఉదయం తన ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆ సమయంలో ఇంటి వెనుక తలుపు తెరిచి ఉండటాన్ని గమనించిన నిందితుడు లోపలికి ప్రవేశించాడు. గాలమ్మను మాటల్లో పెట్టి మీ కూతురు మీకు అరటి పండ్లు ఇవ్వమని పంపింది అని నమ్మబలికి, తాగడానికి మంచినీళ్లు అడిగాడు. ఆమె వంటింట్లోకి వెళ్లగానే వెంబడించిన నిందితుడు, ఆమె మెడలోని 27 గ్రాముల బంగారు పుస్తెల తాడును బలవంతంగా లాక్కొని, ఆమెను కిందకు నెట్టివేసి పరారయ్యాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడిని ఆరపల్లి వంశీకృష్ణగా గుర్తించి, ఈరోజు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి దొంగిలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, గొలుసు దొంగతనాలు పెరిగే అవకాశం ఉంది. మహిళలు, ముఖ్యంగా వృద్ధులు ఒంటరిగా ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని , గ్రామాల్లో సీసీ కెమెరాల నిఘా తక్కువగా ఉండటం వల్ల ఇలాంటి దొంగలను పట్టుకోవడం పోలీసులకు సవాలుగా మారుతోంది. కావున, గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గ్రామ ప్రవేశ మార్గాలు,నిష్క్రమణ మార్గాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు . గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు వారిని లోపలికి రానివ్వకూడదు.మాటలతో నమ్మించే ప్రయత్నం చేసే అపరిచితుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నిందితుడిని త్వరగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి సదానందం,చేర్యాల సిఐ బానోత్ రమేష్ ,చేర్యాల ఎస్సై నవీన్ ,కొమురవెల్లి ఎస్సై తౌట మహేష్ ,కానిస్టేబుల్ లు పాల్గొన్నారు

# యువకుడిని.... సేవ చేసేందుకు అవకాశామీవ్వండి

## 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శ్రీను



**అందోల్ మేజర్ న్యూస్:**

యువకుడి నైనా నేను మనవాడు అభివృద్ధి చేసేందుకు ఒకసారి అవకాశం ఇవ్వాలని అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల శ్రీనివాస్ అన్నారు.అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిప ల్ పరిధిలోని 16వ వా ర్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిప ట్లోళ్ల శ్రీనివాస్ గురువారం ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ ఎన్నికల ప్రచారంలో వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కు మద్దతు పలికారు. ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అభ్యర్థి పట్లోళ్ల శ్రీనివాస్ ప్రజలకు వివరించారు. మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో 16వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తానని, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు. వార్డులో చేపట్టాల్సిన పనులు పూర్తి చేయిస్తాన న్నారు. అధికారంలో లేని పార్టీలకు ఓటు వేసి అభి వృది దూరం చేసుకోవదని సూచించారు.

# నన్ను ఆదరించినట్టే... ఆదరించండి

## మీకు అన్ని విధాల ఆదుకుంటా

## 17వ వార్డులో చిట్టిబాబు ప్రచారం



**అందోల్ మేజర్ న్యూస్ :**

గతంలో నన్ను ఆదరించినట్టే మేఘనను ఆదరించాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం 17వ అవార్డులో అవార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ మేఘనా తరపున ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గత కౌన్సిలర్ ఎన్నికల్లో తనకు ఏ విధంగా మెజార్టీ ఇచ్చారో, సోదరి మేఘనకు కూడా అదేవిధంగా మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. వార్డులో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, అంతేకాకుండా గతంలో ఏ విధంగా మిమ్మల్ని ఆదరించానో అదేవిధంగా మిమ్మల్ని ఏ సమస్య రాకుండా చూసుకుంటామన్నారు. అధికార పార్టీకి ఓటు వేసి, గెలిపిస్తే మంత్రి దామోదర రాజనర్సింహచే వార్డును మరింత అభివృద్ధి చేస్తామని మేఘన అన్నారు.


# నేడు బెక్కల్ శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం.....

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్....**

దూల్మిట్ట మండలంలోని బెక్కల్ శ్రీరామచల క్షేత్రంపై నేడు శుక్రవారం భ్రమరాంబిక సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీధర్ రెడ్డి ప్రధాన అర్చకులు సిద్దాపురం శివప్ప లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు గంగ స్నానం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు స్వాతి నక్షత్ర యుక్త అవిజిత్ లగ్నమున వీరశైవ ఆగము ప్రకారం శ్రీ భ్రమరాంబిక సహిత శ్రీ రామలింగేశ్వర కళ్యాణోత్సవాన్ని జరిపించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కళ్యాణ ఉత్సవానికి భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కారు గుర్తుకు ఓటేయండి రాచమల్ల అనిల్ గౌడ్ గెలిపించండి

**ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా నాయకుడు**
**రాచమల్ల అనిల్ గౌడ్ కి మీ అమూల్యమైన ఓటు వేయండి.**
**ప్రాంత అభివృద్ధి పారదర్శక పరిపాలన అందరికీ అందుబాటులో నాయకత్వం**
**ఇవే ఆయన సంకల్పాలు.**



**పటాన్ చెరు మేజిన్ న్యూస్....**

ఇంద్రేశం మున్సిపల్ ఎన్నికలలో 14వ వార్డ్ అభ్యర్థిగా రాచమల్ల అనిల్ గౌడ్ భారీ మెజార్ తో గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు.కారు గుర్తుకు ఓటేయండి రాచమల్ల అనిల్ గౌడ్ గెలిపించండి.ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని అన్నారు. ప్రచారంలో తనకు ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని రాచమల్ల అనిల్ గౌడ్ కి మీ అమూల్యమైన ఓటు ఓటు వేస్తామని. భారీ మెజారితో గెలిపిస్తామని స్థానికులు అంటున్నారని అన్నారు.ప్రజల సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజా నాయకుడు రాచమల్ల అనిల్ గౌడ్ అని స్థానికులు తెలిపారు. యువ నాయకుడు మంచిగా చదువుకున్న వ్యక్తి అనిల్ అని తమ అభ్యర్థికి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రాంత అభివృద్ధి పారదర్శక పరిపాలన అందించే వ్యక్తి అందరికీ అందుబాటులో ఉన్న వ్యక్తి రాచమల్ల అనిల్ గౌడ్ అని అన్నారు అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ మాట్లాడుతూ అడుగడుగునా స్థానికులు తమకు బ్రహ్మరథం పడుతున్నారని పట్లోళ్ల రామచంద్ర రెడ్డి ఆశీస్సులతో ముందుకు వెళుతున్నానని 14వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానని ప్రతి ఒక్కరికి కూడా మాట ఇస్తున్నాను తనను భారీ మెజార్టీతో గెలిపించండి 14వ అభివృద్ధి చేసి చూపిస్తా.ఈసారి మన ఓటు అభివృద్ధి కోసం కారు గుర్తుకే!

## 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న..

# సిపిఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి...



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మున్సిపల్ ఎన్నికలలో 15వ వార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థి గొడ్డుబర్ల మానస,భాస్కర్ ను గెలిపించాలని 15వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పోరాడుతున్నది సిపిఎం పార్టీ మాత్రమే అని తెలిపారు.ఈ ప్రాంతంలో చేనేత కార్మికులు బీడీ కార్మికులు హమాలీ భవన నిర్మాణం తదితర రంగాల కార్మికుల సమస్యలతో పాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఒక సిపిఎం పార్టీకి మాత్రమే ఉన్నదని తెలిపారు.15 వ వార్డులో ఎక్కడ చూసినా సమస్యలు విపరీతంగా పేరుకుపోయినాయని పాలకుల నిర్లక్ష్యం వలన ఎక్కడి సమస్యలు అక్కడే విలయతాండం చేస్తున్నాయని విమర్శించారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీలో సిసి రోడ్లు నిర్మాణాలు చేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు.సిపిఎం పార్టీ అభ్యర్థులైన 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గొడ్డుబర్ల మానస,భాస్కర్ 12వ వార్డు కంపే రేఖ ఎల్లయ్య 17 వ వార్డు మహమ్మద్ సాజిద్ లకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అవినీతి అక్రమాలకు తావు లేకుండా నీతి నిజాయితీగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు గొడ్డుబర్ల మానస కంపె రేఖ మహమ్మద్ సాజిద్,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ కె గోపాలస్వామి జి.భాస్కర్ జిల్లా కమిటీ సభ్యురాలు సింగిరెడ్డి నవీన దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ నాయకులు ఎల్లయ్య సాదిక్ బత్తుల రాజు లక్ష్మీనర్సయ్య స్వరూప సత్తలక్ష్మి దేవమ్మ వాణి బాల్ లక్ష్మీ భాగ్యలక్ష్మి రేవతి రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న పోలీసులు....

**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం పట్టుకున్నట్లు మద్దూర్ ఎస్సై మొహమ్మద్ ఆసిఫ్ తెలిపారు. ఎస్సై ఆసిఫ్ తెలిపిన వివరాలను మండలంలోని లద్నూర్ గ్రామంలో ఈనెల 4న సాయంత్రం ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేశారని వచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించగా సుమారు ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భువనగిరి యాదాద్రి జిల్లా రాజపేటకు మండలం పొట్ట గూడెం గ్రామానికి చెందిన భూక్య సురేష్ గత కొంతకాలంగా పలువురి వద్ద రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా నిలువ చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్ సమక్షంలో గురువారం నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ – జోగిపేట్, ఇస్నాపూర్, ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, జిన్నారంమున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, డిఇఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో చేర్వాపూర్ 6 వ వార్డులో దూసుకుపోతున్న హస్తం..

**నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...**



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ బల్లపర్చిన 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పిట్ల రజిత స్వామి కి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రతి ఓటర్ ఇంటికి వెళ్లి పిట్ల రజిత స్వామి కి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు పైన వేసి వేయించి గెలిపిస్తారని మీ ఇంటి ఆడబిడ్డగా అన్నలకు చెల్లెలిగా తల్లులకు బిడ్డగా మీ గడపకు వచ్చిన 6వ వార్డు ఓటర్లు అందరూ అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేర్వపూర్ 6వ వార్డు ఇంచార్జి తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), శ్రీ కూడవేల్లి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి, అల్వాల గ్రామం మాజీ సర్పంచ్ ఎనగంటి కిష్టయ్య, యాదవ రెడ్డి గోరంట్ల రాంరెడ్డి రెడ్డి రంజిత్ రెడ్డి స్వామి యాదగిరి రెడ్డి యాదయ్య, నారాయణరెడ్డి కర్మల యాదయ్య, గుల్ల నర్సింలు సత్యం,లోకని శ్రీను స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారనికి శ్రీకారం చుట్టిన దుబ్బాక శాసన సభ్యులు

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ఘనంగా శ్రీకారం చుట్టిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి.ఈ సందర్భంగా దుబ్బాక పట్టణంలోని రేకులకుంట ఎల్లమ్మ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందిన అనంతరం దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ అభ్యర్థి కోటగల్ల రమ్య రాజేష్ మాజీ కౌన్సిలర్ నిమ్మ రజిత నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ప్రజల ఆశీర్వాదాలతో మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి దుబ్బాక పట్టణ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



# ఇందిరమ్మ రాజ్యంలోని పేదల బతుకులు బాగుపడతాయి.

## నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి....



**దుబ్బాక మేజర్ న్యూస్....**

పదేళ్ల బిఆర్ఎస్ పల్లెల్లో చేసింది శూన్యం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా అధికార పార్టీ అభ్యర్థులు ఉంటేనే అభివృద్ధి సాధ్యమని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. దుబ్బాక పట్టణంలో 7, 8, ధర్మాజీపేట వార్డులలో శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల బతుకులు బాగుపడతాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 7,8 ధర్మాజీపేట వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అన్ని రంగాల్లో వెనుకబడిన దుబ్బాక ను అభివృద్ధి బాటలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో దుబ్బాక ను అన్ని రంగాల్లో దోచుకున్నారే తప్ప ప్రజల కు అవసరమైన పనులు చేసిన సందర్భాలు లేవన్నారు. అందుకోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే దుబ్బాకను అభివృద్ధి చేసి రూపురేఖలు మారుసా రని ఆయన ప్రజలకు హామీలు ఇచ్చారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మి మోసపోకుండా చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి కోమటిరెడ్డి పద్మా రెడ్డి కొత్త మహిపాల్ రెడ్డి, కే భూపతి రెడ్డి బాస మధు సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన. నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి



**దుబ్బాక మేజర్ న్యూస్....**

దుబ్బాక మున్సిపాలిటీ 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు వార్డు స్థాయి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజల పార్టీ అని ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వార్డులో పార్టీ కార్యాలయాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని కార్యకర్తలకు బలమైన కేంద్రాలుగా ఇవి నిలవాలని ఆకాంక్షించారు.ప్రజల సమస్యలపై పోరాటం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హుడైన పేద కుటుంబానికి అందేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్నె కుమార్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉమ్మడి మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మన్నె కుమార్ ఎన్నికైనట్లు ఆర్టిఐపిసి సంఘం జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గురువారం రోజున నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మన్నె కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించిన ఆర్టిఐపిసి జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీను ముదిరాజ్,జాతీయ కార్యదర్శి గాడిచర్ల శ్రీనివాస్,జాతీయ ఉపాధ్యక్షుడు ఏటి ఆంజనేయులు,రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగంటి వెంకటేష్ మరియు ఇతర రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేరాల నియంత్రణపై సమీక్షా సమావేశం

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ , నేరాల నియంత్రణపై పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ గురువారం రోజున పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు , సబ్-ఇన్‌స్పెక్టర్లతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, తీవ్రమైన నేరాలు , మహిళలపై జరిగే వేధింపుల కేసుల్లో విచారణ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయాల్లో దొంగతనాలు జరగకుండా బ్లూ కోల్ట్స్ , పెట్రోలింగ్ వాహనాల గస్తీని పెంచాలని సూచించారు. అనుమానిత వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ప్రతి గ్రామంలో , పట్టణ ప్రాంతాల్లో 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను విని తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం , బహిరంగ ప్రదేశాల్లో న్యూసెన్స్ చేయడం , ఈ పెట్టీ కేసులలో జరిమాన తో పాటు జైలు శిక్ష తప్పదని తెలియజేశారు. అనంతరం కమిషనరేట్ పరిధిలోలోని వాహనాలను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ విభాగాల ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ...



**దుబ్బాక మేజర్ న్యూస్....**

మొయినాబాద్ శివారులో కేతుపల్లి గ్రామంలో యువ న్యాయవాది స్వప్న పై దాడికి నిరసనగా నేడు దుబ్బాక లో ఉన్న దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు, ఈ సందర్భంగా బార్ సెక్రెటరీ చిటుకుల అశోక్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని యువ న్యాయవాది స్వప్న పై జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని మరోసారి న్యాయవాదులపై దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ జి పి నాగరాజు రెడ్డి పోగుల మహేష్, ప్రతాప్ రెడ్డి వెంకటేశ్ గౌడ్ శ్రీనివాస్ జెడ ఉపేందర్ లింగం శ్రీరాం రామకృష్ణ ప్రభు ప్రవీణ్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జీవాలు మృతి

**మేజర్ న్యూస్, కొండపాక :**

కుక్కల దాడిలో గొర్రెలు, మేకలు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడ గ్రామంలో గురువారం జరిగింది. బాధితుని వివరాల ప్రకారం... మర్పడగ గ్రామానికి చెందిన పిండి నారాయణ మేకలు, గొర్రెలు కాస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు మాదిరిగా కొట్టంలోని పిల్లలకు మేత పెట్టి జీవాలతో అడివికి వెళ్లినట్లు తెలిపారు. మధ్యాహ్న సమయంలో ఆయన కుమారుడు స్వామి ఇంటికీ వచ్చి కొట్టంలో చూడగా సుమారు 30 జీవాలు నిర్జీవంగా కనిపించాయి. నిర్జీవంగా ఉన్న గొర్రె పిల్లలను చూసి ఆ కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. కుక్కల దాడి వల్ల దాదాపు లక్షన్నర నష్టం వాటిల్లిందని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. జీవాలపై ఆధారపడి బతికే కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

# ఒత్తిడిని తగ్గించేందుకు యోగా ఎంతో అవసరం

## రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**దుబ్బాక మేజర్ న్యూస్....**
అక్బర్ పేట భుంపల్లి మండల పరిధిలో ని రామేశ్వరం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో యోగా రత్న ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల యోగ శిబిరాన్ని ఎస్సి ఎస్టీ చైర్మన్ వెంకటయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ యోగా ఆసనాలు కండరాలను సాగదీయడాని కి బలోపేతం చేయడానికి వశ్యతను మెరుగుపరచడానికి సమతుల్యతను పెంచడానికి రూపొందించబడ్డాయన్నారుయోగా యొక్క అత్యంత ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి విశ్రాంతిని ప్రోత్సహించే ఒత్తిడి స్థాయిలను తగ్గించే సామర్థ్యం.నియంత్రిత శ్వాస (ప్రాణాయామం) మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతుల ద్వారా యోగా మనస్సును ప్రశాంతపరుస్తుందన్నారు. అనంతరం ఇద్దరు విద్యార్థులకు దాతలచే ఇవ్వబడే రెండు సైకిళ్లను చైర్మన్ వెంకటయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు మండల విద్యాధికారి దోమకొండ అంజ గౌడ్ భూంపల్లి సర్పంచ్ జన్నారెడ్డి యోగ రత్నా రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమాలు

## సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
కౌడిపల్లి మండల కేంద్రంలోనూతనంగా మంజూరైన మహిళా సమైఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ తోపాటు గ్రామ పంచాయతీ పరిధిలోని బతుకమ్మ తండాలో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడకు గురువారం గ్రామ సర్పంచ్ మండల ఫోరమ్ అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్ కలిసి భూమి పూజ కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనంతో డ్వాక్రా గ్రూప్ మహిళల సమావేశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీరాజ్ ఏఈ మారుతి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు, మక్బూల్, సింగూరి దేవేందర్, మురళి నాయక్ , రమేష్ నాయక్ , లక్ష్మీ శరత్ కుమార్, నాయకులు సంధ్య గళ్ళ మల్లేష్ పటేల్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్తా వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు ,చంద్రం కిషోర్ గౌడ్, పాషా, మోహన్ నాయక్ కారోబార్ ఎల్లం తతితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో గౌడ సర్పంచులకు ఘన సన్మానం

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్.**



మెదక్ జిల్లా కొల్చారం మండలం సర్వర్ సర్దాయి పాపన్న సేవాసమితి అధ్యక్షులు పంజాల జయంతి గౌడ్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైనటువంటి గౌడ సర్పంచులకు సర్వర్ సర్దాయి పాపన్న సేవా సమితి అధ్యక్షులు పంజాల జయంతి గౌడ్ ఆధ్వర్యంలో కొల్చారం మండలంలోని సర్పంచులుగా ఎన్నికైనటువంటి అప్పాజీపల్లి సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్(గజిని) మరియు పాతూరి దయాకర్ గౌడ్ లకు సన్మానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు రేఖాగౌడ్ సుప్రజా హాస్పిటల్ ఎండి విజయ్ కుమార్ గౌడ్ తాళ్ల వీరేంద్ర కుమార్ గౌడ్ కుల కంటి ప్రకాష్ గౌడ్ మరియు మెదక్ జిల్లా జై గౌడ్ జిల్లా అధ్యక్షులు రామసానిపల్లి అంజా గౌడ్ పోతం శెట్టిపల్లి గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు కొమ్ముల రాజా గౌడ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పూరీలో బిఎంఎస్ జాతీయ మహాసభలు:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్..**

కార్మికుల శ్రేయస్సు కోసం నిర్వహించే బి ఎం ఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రంలోని పూరీలో 06:02:2026 నుండి 08:02:2026 వరకు జరిగే బిఎంఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలన్నారు.

# కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**మార్కుక్ మేజర్ న్యూస్:**
ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఉత్సాహంగా ప్రారంభమైంది. గ్రామీణ యువతను క్రీడల వైపు ఆకర్షించి ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ పోటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్రం, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో పాటు పలువురు సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఇలాంటి వేదికలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అన్నారు. గెలుపుఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**మద్దూర్/మేజర్ న్యూస్.....**
ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మద్దూరు మండల కన్వీనర్ ఎండి షఫీక్ అన్నారు. గురువారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ గద్ద వెంకటేశ్వర్లు కి సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఎండి షఫీ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నల్ల చట్టాలను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాల రాస్తుందన్నారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈనెల 12న అన్ని రంగాల కార్మికులు దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారని అన్నారు. ఈ సమ్మెలో మండల వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహేందర్, తిరుపతి, బాలేష్, రాజయ్య, మల్లేశం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సమైక్య భవనా పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ ప్రణీత శివరాజ్

**రేగోడు మేజర్ న్యూస్:**
వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం రేగోడు మండలంలోని పోచారంలో గురువారం సర్పంచ్ ప్రణీత శివరాజ్,పార్టీ శ్రేణులు,ఐకెపి సిబ్బందితో కలసి మహిళ సమైక్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి మంత్రి దామోదర రాజనర్సింహ తోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాగర్, నాయకులు గొల్ల రాములు ,గొల్ల వీరన్న, పట్లోళ్ల మోహన్ రెడ్డి,కార్యదర్శి వీరేశం,ఐకెపి సిబ్బంది, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

